# ప్రకృతి జాతర

## అంబుజా భూషణ్

ప్రకృతి జాతర చేసుకుంటోంది.

ఆకాశం తన వాడి బాణాలతో కాల్వలనీ, చెరువుల్నీ, నదులనీ చిదిమేస్తూ వసంతం జల్లుతోంది.

గాలి పువ్వులు, పండ్లు, తోటలు, పంటలు దోసిళ్ళకొద్దీ కానుకలిస్తోంది.

భూదేవి మనుష్యుల్నీ, పశువుల్నీ, జంతువుల్నీ, పక్షులనీ వేల సంఖ్యలో బలులర్పిస్తోంది. పూరి గుడిసెలు, వడ్లపురులు, గడ్డివాములు, దారులు, బజారులు అనే భేదం లేకుండా పూలరథాల్లా ఊరేగుతున్నాయి.

రోదనలు, ఆక్రందనలు, హాహాకారాలు నెత్తుటి మడుగుల్లా వీధుల్లో పారుతున్నాయి.

గాలి, వాన డిస్కో డ్యాన్సులా ఊగిపోతోంటే ఉరుములు ఉత్సాహంగా డప్పులు మోగించుకుంటూ దిక్కు దిక్కుల నుంచీ బైలుదేరాయి.

పంచరంగుల్లో, పిచ్చి ఆవేశంతో, పరమానందంగా జరుగుతున్న ఆ జాతరని మెరుపులు చమక్ చమక్‌మని పిస్తూ తన కెమెరాలో బంధించుకొంటున్నాయి.

మూడు రోజుల ఆ జాతర విశ్వాన్నే ఊపేసింది.

విధాత రాతనే తారుమారు చేసేసింది.

అదృష్టాన్ని ఊడ్చేసింది. ఊర్లని సాగరాలుగా మలిచింది.

పంటగుట్టలు ఉండాల్సిన చోట ఇసుకమేటలు.

ఇళ్ళస్థానే నీళ్ళు, కన్నీళ్ళు.

నిస్సత్తువగా, నిర్జీవంగా నేలకొరిగి ఉంది.

పసిపాపలా ఆకులమాటునుండి తొంగిచూసే పసరు గెలలు ఆడపిల్లని తెలిసి కడుపులోనే హత్యకావించబడిన పిచ్చితల్లిలా బురదలో కూరకుపోయి ఉన్నాయి.

"భగవంతుడా! ఏమిటీ ఘోరం',?

"నేనేం పాపం చేశానని ఇంత శాపం ఇచ్చావు?"

"ఏమపరాధం చేశానని నోటికాడ కూడు లాగేసుకన్నావు?"

"మొక్కలు వేసుకునే తరుణంలో ఎండలు మొలిపిస్తావు. పంటలు కోసుకునే సమయంలో పిచ్చివానలు కురిపిస్తావు."

"బహుశా నీకు పాలుపోని సమయంలో మమ్మల్ని ఏడ్పించి నువ్వు నవ్వుకునేకి ఈ ఆట ఏర్పరచుకొని ఉంటావు"

"నీకిది న్యాయమేనా!"

"ఇన్నాళ్ళు నేను చిందించిన చెమటికి విలువ ఇదేనా!"

"ఇంకెల్లిపాదీ ఇగిరించిన రక్తానికి ప్రతిఫలం ఇదేనా?"

"మారాకులువేస్తూ సుడులు తిరుగుతున్న ఈ తోటని కాన్పుకొచ్చిన కన్నబిడ్డలా సాకానే ఎందుకిలా అయింది. నేనేం చేయను. దేవుడా ఇప్పుడు నేనేం చేయను."

**"నువ్వెందుకు వదుల్తావు లంబాడీ దెయ్యంలా పట్టుకుంటేనూ. అసలు నిన్నెలా వదిలించుకోవాలో నాకు తెలీదనుకున్నావా?" కాలుతో విదిలించేసి "అమ్మా దీని బట్టలిటు పడెయ్యవే" అరిచాడు కొడుకు … …**

వీధులంతా శవాలు, సమాధులు.

మనుషులని రాక్షసులుగా, నరమాంస భక్షకులుగా మార్చింది.

ఆత్రంగా, ఆరాటంగా, ఆబగా వచ్చిన వరదయ్య తన అరటి తోటను చూస్తూనే నిలువు గుడ్లేసేశాడు.

తన ప్రాణానికి ప్రాణం, ఆశలకుప్ప, బంగారు పంట.

మహాయుద్ధంలో గాయపడిన సైనికుల్లా.

పిచ్చివాడి చేతిలో విరిగిన బొమ్మలా నేలవాలి ఉంది.

పదిమందిలో బలవంతం చేయబడిన కన్నెపిల్లలా

పిచ్చాడిలా చేతులు ముఖానికేసి బాదుకుంటూ నిలువునా బురదలో విరుచుకు పడిపోయాడు.

అతని కళ్ళముందు చీకటి తెరలు—

ఆ తెరలమీద ఏవేవో దృశ్యాలు.

"అమ్మా కరుణా"

బట్టలు ఆరేస్తున్న కరుణ తండ్రిపిలుపు వింటూనే నాగస్వరం విన్న నాగులా చివ్వున వెనుతిరిగింది.

"నాన్నా" సంబరంగా అతని గుండెలమీద వాలిపోయింది.

మాసిన బట్టలు, పాలిపోయిన ముఖం, పుల్లల్లాంటి చేతులతో దిష్టిబొమ్మలా ఉన్న కూతురిని చూడగానే వరదయ్య గుండె తరుక్కుపోయింది.

"ఏవిటమ్మా ఇలా ఉన్నావు? ఒంట్లో బాగుంటంలేదా!" తల నిమురుస్తూ అడిగాడు.

"అబ్బే నాకేం బాగానే ఉన్నాను నాన్నా— అమ్మ వాళ్ళంతా బాగున్నారా! చెల్లెలికేమన్నా సంబంధాలొస్తున్నాయా!"

"ఎదిగిన ఆడపిల్ల ఇంట్లో ఉన్నాక రాకుండా ఉంటాయా తల్లీ. అ ఇదిగో మీ అమ్మ నీకిష్టమని మొక్కజొన్న కండెలు పంపింది" సంచి అందిస్తు కరుణ తెల్లని మెడచుట్టూ ఎర్రగా అల్లుకున్న వాతల్ని చూచి అడిగాడు.

"ఏమిటమ్మా అది మెడచుట్టూవాతా"

"ఇదా! అబ్బే ఏం లేదు నాన్నా నిన్న సన్నజాజులు కోస్తూ పక్కనే ఉన్న రేగు కంపమీద పడ్డాను అంతే. నువ్వు కాళ్ళు కడుక్కో నాన్నా అన్నంతిందువు. ఎప్పుడు తిన్నావో ఏమో కళ్ళుచూడు ఎలా పీక్కుపోయాయో" కళ్ళల్లో ఊరిన నీటిని అదిమి పెట్టుకుంటూ గబగబా వంటింట్లోకి నడిచింది కరుణ.

వరదయ్య కాళ్ళు, చేతులుపై పంచెతో తుడుచుకుంటూ అడిగాడు.

"అల్లుడేడమ్మా"

"బైటికెళ్ళాడు నాన్నా"

"మరి మీ అత్తో"

"పక్కింటికెళ్ళినట్టుయింది"

పీటవాల్చుకొని కూర్చోబోతున్న వరదయ్య దభీ, దభీమంటూ వస్తున్న అడుగుల చప్పుడుకి తలెత్తాడు.

తెల్ల చీరలో నెరిసిన జుత్తుముడిలో, భారీ కాయంతో గుమ్మడి కాయ దొర్లినట్లుగా వచ్చింది. కరుణ అత్త సావిత్రమ్మ.

"బాగున్నావా అక్కయ్యా!" పలకరించాడు వరదయ్య.

"ఊ మా బాగుకేమిటిలే ఏమిటిలా వచ్చావ్?" అతని ఎదురుగా సోఫాపై కూర్చుంటూ కట్టె విరిచినట్లుగా అన్నది.

"అమ్మాయిని చూచి చాలా కాలమైనది చూసెళదామని"

"కట్నం డబ్బు ఐదువేలు తెచ్చావా!"

"లేదక్కయ్యా' నసిగాడు.

"నువ్వెందుకు తెస్తావు! కూతురేమన్నా కట్టిస్తుందేమో మోసుకు పోదామని వస్తేమా!"


ఎక్కడెక్కడి మామలు అల్లుళ్ళని ఎంత గౌరవిస్తారు

"ఎంత ఇదిగా చూచుకుంటారు"

"పండగ పండక్కి తీసుకెళ్ళి ఏదోవొకటి ఇస్తారు"

"నీకు అల్లుడంటే, లెక్కేలేకపోయె. తలమాసిన వెధవ దొరికాడులే ఆడిచ్చినట్లల్లా ఆడుతాడని మీ ధీమా"

"పోయిన సంక్రాంతి పండక్కి పిల్చుకెళ్ళలేదనేగా అక్కయ్యా నీ విష్తారం. అప్పుడు మా అమ్మకి వొంట్లో బాగాలేదు. కూడబెట్టింది కాస్తా ఆమె మందులకే ఖర్చయిపోయినాయి. ఈ ఏడు ఎలాగోలా తీర్చేస్తా కట్నం డబ్బు."



''ఈ మాట రెండేళ్ళనుంచి అంటున్నావు. మనిషన్నాక మాటమీదుండాలయ్యా. ఏళ్ళొచ్చాయి. ఎందుకూ. అసలు తూగలేని వాళ్ళు ఆకాశానికి నిచ్చెన లేయటం ఎందుకు గంతకు తగ్గ బొంత చూసుకోక.''

''ఏ జన్మలో ఏం పాపం చేసుకున్నామో. ఈ దిక్కుమాలిన సంబంధం కుదిరింది. మాయదారి సంబంధం'' మెటిక విరిచింది సావిత్రమ్మ.

''నాకేమున్నా ఉద్యోగమా సద్యోగమా అక్కయ్యా నెల జీతం రాగానే దోసిట్లో పోసుకు తెచ్చేవి. భూమి తల్లిని నమ్ముకున్నోడిని. కండలు కరిగేట్టు భూమి సాగుచేసుకొని పైరువేస్తే వానదేవుడు కరుణించక ఎకరాలెకరాలు ఎండిపోయె. ఇవతల తింటానికి కూడులేదు. అవతల అప్పు అప్పుగానే ఉండిపోయె ఏం చెయ్యను చెప్పు. నా పరిస్థితి కాస్త అర్థం చేసుకో అక్కయ్యా''

''మరే ఇలాగే దొంగ సాకులు చెప్పుకుంటూ ఏడాది ఏడాది నెట్టుకురా. అవతల మా వాడికి మరో సంబంధం చూచి ముడెట్టేస్తా. తిక్కకుదురుతుంది.''

ఒకచేత్తో మంచినీళ్ళ చెంబు, మరోచేత్తో అన్నం ప్లేటు తెస్తున్న కరుణ అత్తగారిమాటలకి గజగజ వణికిపోయింది.

సావిత్రమ్మ చూపులు కరుణచేతిలో ప్లేటుపై పడ్డాయి.

''ఏం తల్లి తిని కూర్చుంటే కళ్ళు కానుతున్నట్లు లేదే. ఎవరికీ గొడ్డుకు వేస్తున్నట్టుగా తోడుకొస్తున్నావ్!''

''అది కాదత్తమ్మా మా నాన్న పొద్దునెప్పుడో—?'

''చాల్లే నోరుముయ్యి. అయినా అక్కడ నెప్పులు ఇక్కడి నెప్పులని పొద్దున పని ఎగవేశావుగా

ఇప్పుడెక్కడికి పోయాయి నంగనాచి నొప్పులు. నాన్నని చూడగానే తైయ్యిమని లేచావు''

కచ్చిగా కరుణ బుగ్గల్లో పొడిచింది.

ఆ అదురుకు కరుణ చేతిలో నీళ్ళ చెంబు సావిత్రమ్మ కాలుపై పడింది.

అంతే సావిత్రమ్మ పోలేరమ్మే అయింది.

''ఏమే ముదనష్టపుదానా? ముంగిలాగుండేదానివి నీ బాబుని చూడగానే ధైర్యమొచ్చిందంటే నా మీదకే చెంబు విసిరేస్తావా విన్నంతగా బాదినా బుద్ధివచ్చినట్లు లేదు నీకు. వాణ్ణి రానీ నీ పని చెబుతాను'' పూనకం వచ్చినదానిలా కరుణ జుట్టు అందుకొని ఊపసాగింది.

ఆ దృశ్యం చూస్తూనే వరదయ్య కడుపు మండిపోయింది.

''ఇప్పుడదేం తప్పు చేసిందనక్కయ్యా అలా జుట్టు గుంజుతున్నావు. చెయ్యి జారి చెంబు పడటంకూడా తప్పేనా! తోటి ఆడదానివి కోడలిని కన్నబిడ్డలా చూసుకుంటావనుకున్నాను. నా ముందే ఇంత చేస్తున్నావు. రోజూ ఇంకెంతగా కాల్చుకు తింటున్నావో. అయితే ఆ మెడమీద వాతలు మీ ప్రసాదమే నన్నమాట'' సావిత్రమ్మ చేతిలోంచి కరుణని విడిపిస్తూ ఆవేదనగా అన్నాడు.

దాంతో ఏనుగుని రెచ్చగొట్టినట్లయినది సావిత్రమ్మ పని.

''ఎంత ధైర్యం నీకు. ఇవ్వవలసిన డబ్బు ఇవ్వకపోగా! నా ఇంటికి వచ్చి నన్నే అంటావా?! నా కొడుకు రానీ ఈ రోజు అటో ఇటో తేలిపోవాలి.'' పాములా బుసకొట్టసాగింది సావిత్రమ్మ.

అంతలో కరుణ భర్త నవీన్ వచ్చాడు.

అతడితో పాటే బీడీలు, బ్రాందీల వాసన గప్పుమంది.

''చూశావ్రా నానీ నీ పెళ్ళాం, మామ కల్సి నన్నెన్నెన్ని మాటలంటున్నారో.''

''మనిద్దరం దీన్ని రాచి రంపాన పెడ్తున్నామంట. అసలు నువ్వు గట్టిగా అడగటం లేదనే విన్నో దద్దమ్మాలా, చవటలా చూస్తున్నారురా'' జ్రరున ముక్కుచీదింది.

అసలే సావిత్రమ్మ కొడుకు. పైగా తాగిఉన్నాడు. నవీన్‌కి తల్లిమాటలు నరనరానా పాకాయి.

''ఏమిటే నేను నీకు చవటలా కన్పిస్తున్నానటే. చూపిస్తా నా తడాఖా'' కరుణ మీది మీదికి వస్తూ బెల్టు లాగాడు.

ఎర్రబడిన కళ్ళు, రేగిన జుట్టు, నలిగిన బట్టలు, భర్త ఆకారం చూచి వణికిపోయింది కరుణ.

''నేను నేను అలా అనలేదండీ''

''ఐతే మా అమ్మ అబద్ధం చెప్తుందంటావా! ఎంతధైర్యమే నీకు మా అమ్మని అనేకి'' చెళ్ళున బెల్టు కరుణ నడుంపై నాట్యంచేసింది.

''బాబూ ఎందుకయ్యా దాన్నలా చెండుకుతింటారు కట్నం డబ్బు తీసుకురాకపోటమే అది చేసిన నేరమా!''

''అయితే నేరం దానిది కాదయ్యా నాది నన్ను శిక్షించండి బాబూ'' కూతురికి అడ్డం పోయాడు వరదయ్య.

''హోహో ముద్దుల కూతుర్ని కొడుతున్నానని బాబుకి కోపం వచ్చిందా! అయితే పెళ్లెందుకు చేశావు. నీ దగ్గరే పెట్టుకోకూడదు. దీనికే తిండిపెట్టటం దండగ అనుకుంటే కడుపులో మరొకత్తెని మోస్తున్నది. తీసుకు పో. నీ దగ్గరే పెట్టుకో కట్నం డబ్బు పూర్తిగా తెచ్చినప్పుడే మళ్ళీ నా గడప తొక్కేది'' విసురుగా కరుణని వరదయ్య మీదికి నెట్టాడు.

''బాబూ కరుణ నీ భార్య. ఉండాల్సింది నీ ఇంట్లోనే. ఏ చెట్టు పువ్వు ఆ చెట్టుకుంటేనే అందం బాబు లేకుంటే అసహ్యంగా ఉంటుంది. నలుగురూ ఆడిపోసుకుంటారు''

అంత రోషం, భయం ఉన్నవాడివి నా డబ్బు నాకిచ్చెయి.''

''ఇచ్చేస్తా బాబూ. ఒక్క ఐదు నెల్లు ఓపిక

పట్టు''

"ఈకూతు రెండేళ్లుగా కూస్తున్నావ్. నేనేం అసమర్థుడ్ని కాదు నువ్వు చెవులో పువ్వులు పెడితే చిడతలు వాయించుకుంటూ కుర్చోనేకి''

"లేదు బాబూ మా ఊర్లో బీదోళ్ళకి లంకలు పంచారు. నాకూ ముప్పాతిక ఎకరం వచ్చింది. పోయినేడు అరటివేసి నోళ్ళకి పిచ్చలాభాలు వచ్చాయి. అందుకే నేనూ అదే వేశా— ఈసారి మీ డబ్బులు పువ్వుల్లో పెట్టి ఇచ్చేస్తా నన్ను నమ్ముబాబూ''

"కాలువలో బ్రౌని పెట్టి బేరం సాగిస్తున్నాడ్రా నీ మావు'' ఎగదోసింది సావిత్రమ్మ.

"మరే వాటితోపాటే తీసుకురా నీ కూతుర్ని ఏమిటే దెయ్యంలా మిడిగుడ్లేసుకు చూస్తున్నావు పో బైటికి'' కరుణ భుజాలు పట్టి నెట్టాడు నవీన్.

కరుణ భర్త పాదాలని చుట్టేసుకుంది ఏడుస్తూ.

"నేను వెళ్ళను. ఏ ఆడ పిల్లకైనా భర్త దగ్గర ఉంటేనే అందమూ, గౌరవము. నన్ను పంపకండి. నేనెక్కడకీ పోను. మిమ్మల్నొదిలి నేనెక్కడికీ పోను''

"నువ్వెందుకు వదుల్తావు లంబాడీ దెయ్యంలా పట్టుకుంటేనూ. అసలు నిన్నెలా వదిలించుకోవాలో నాకు తెలీదనుకున్నావా?'' కాలుతో విదిలించేసి "అమ్మా దీని బట్టలిటు పడెయ్యవే'' అరిచాడు. కొడుకు నోటివెంట మాట వచ్చిందో లేదో ఉండలుండలుగా కరుణ బట్టలు బైటికొచ్చి పడ్డాయి.

"పో. పోయి డబ్బు మొత్తం తెచ్చాకే నీ ముఖం నాకు చూయించు'' దఢాలున తలుపులేశాడు. కరుణ గుండెలు పగిలేలా ఏడ్చింది. తలుపులు తెరుచుకోలేదు.

వరదయ్య పిచ్చాడిలా ఇంటి చుట్టూతా తిరిగి రాళ్ళు కరిగేలా బ్రతిమిలాడేడు. అయినా వారి గుండెలు కరగలేదు.

భర్త మొండితనం తెలిసిన కరుణ తండ్రి చేయి అందుకుంది. "పద నాన్నా పోదాం ఆఖరి బస్సుకూడా వెళ్ళిపోతుందేమో''

కరుణ మళ్ళీ గుండెలమీద కుంపటిలా తయారైంది.

రెండో కూతుర్ని చూడ్డానికొచ్చినవాళ్ళంతా ఆమె గురించి గుచ్చి గుచ్చి అడిగేవాళ్ళు.

కూతురి దుఃఖం పోగొట్టాలని దాని సంసారం నిలబెట్టాలని అరటితోటని 'పసిపాప'లా సాకాడు.

గొడ్డూ, గోదా కంటబడకుండా వళ్లంతా కళ్ళుచేసుకొని కాపలా కాశాడు. నవనవలాడుతున్న తోటకి నరుని దృష్టి సోకకుండా తనే దెయ్యంబవలూ 'దిష్టి బొమ్మ'లా నిలిచాడు.

"కానీ ఇదేమిటి పంట నిచ్చే భూమి తల్లే బిడ్డని బలితీసుకుంది.''

"ప్రాణం పోసే గాలిదేవుడే ప్రాణం తీసేశాడు.''

కొడుకులు వచ్చి లేవదీసుకెళ్ళేదాకా అలా వగస్తూనే ఉన్నాడు వరదయ్య!

ఊరంతా గోలగోలగా ఉంది.

అధికారులందిస్తున్న అన్నం పొట్లాలకోసం తెగ తన్నుకులాడుతున్నారు జనం.

ఒకరి నోటి దగ్గరది మరొకరు పీక్కొని ఆవురావురున తినసాగారు.

కొంతమందైతే క్రిందపడిన అన్నంతోపాటు బురద కూడా ఆబగా నోట్లోకుక్కుకోసాగారు. కొంతమంది మూడు రాళ్ళు పేర్చి బియ్యం పొయ్యినెక్కించే ప్రయత్నంలోఉన్నారు. ఆకలికి తాళలేక, అయినదాకా ఆగలేక కొంతమంది గుప్పెళ్ళకొద్దీ బియ్యాన్నే నమలసాగారు. వరదయ్య పిల్లవంక చూశాడు.

మగపిల్లలిద్దారూ ఎలా చిక్కించుకున్నారో ఓ అన్నం పొట్లాన్ని దేవుడి ప్రసాదం అన్నంత భక్తిగా మెతుకు క్రింద బడకుండా తింటున్నారు.

కరుణ నెలలగుడ్డుని గుండెల కదుముకొని పాలు చాలవనుకుందేమో కన్నీళ్ళుకూడా కలిపి ఇస్తోంది.

రెండోకూతురు వంటపనిలో తల్లికి సాయం చేస్తోంది.

తల్లి ఒకపక్కగా వరిగిన ఇంట్లో కుక్కి మంచంలో జబ్బుతో మూలుగుతోంది.

అధికారులు ఇంటికి మూడు కిలోల చొప్పున బియ్యం పంచసాగారు. ఇల్లు కూలిన వాళ్ళకి మూడొందలు వంతున ఇవ్వసాగారు.

చనిపోయినవారి కోసం రెండువేలు ఇవ్వసాగారు.

"ఇల్లు కూలి చనిపోయిన వారికి ఐదువేలిస్తున్నారంట'' ఆ నోట ఆ నోట వరదయ్య చెవిలో వచ్చి వాలిందా వార్త.

ఒక్కసారిగా వరదయ్య గుండె ఆగి కొట్టుకోవటం మొదలు పెట్టింది.

"ఐదు వేలు''

"ఐదువేలతో కరుణ కాపురం నిలబడుతుంది''

"ఐదువేలతో కరుణ కన్నీటికి ఆనకట్ట బడుతుంది'



## పాపం

"పిన్నిగారూ. మాకు పెళ్లయి పదేళ్ళవుతున్నా ప్పు...''

"పాపం పిల్లల్లేరా?''

"అవి కాదండి. మా ఆయనకి వంటే రావట్లేదు—'' అంటూ నిట్టూర్చింది.

—ఐయ్ .సత్తయ్య
(ముత్యంపేట)

వరదయ్య కళ్ళముందో త్రాసు.

అందులో ఓ పక్క తల్లి— మరోపక్క బిడ్డ—

ఒకటి రాలబోతున్నపండు— మరొకటి పండబోతున్న బ్రతుకు

ఒకటి ఎండుతున్న మాను— మరొకటి చిగిర్చబోతున్న మొక్క—

ఒకటి సూర్యాస్తమయం— మరొకటి సూర్యోదం

వరదయ్య తలనిండా హోరు.

మనసునిండా ముళ్ళు.

గుండెంతా నలిబిలి

త్రాసు ఆగింది.

ఒక తండ్రి, బిడ్డ పోరాటంలో తండ్రి గెలిచాడు.

ఆఖరుసారిగా తల్లిని చూడుకుంటూ అనుకున్నాడు.

"అమ్మా నువ్వు నాకు పాలు ఇచ్చావే అందుకు విషం ఇస్తున్నా''

" నా సుఖం కోసం తాపత్రయపడ్డావే అందుకు నీ చావుకోసం ఆత్రుత పడుతున్నా''

"నాకు బ్రతుకు నిచ్చావు ప్రతిఫలంగా నిన్ను బలి ఇస్తున్నానే'' అమ్మా.

"నిర్భాగ్యుణ్ణి, దుర్మార్గుణ్ణి, అసమర్థుణ్ణి, నన్ను క్షమించవే అమ్మా''

వరదయ్య కళ్ళు వరదలయ్యాయి.

అతనిచేతిలో ఇల్లు 'పెళాపెళా' కూలిపోయింది. ✱



## ఆరిన్ వన్

అందరూ ముద్దుగా 'బాలు' అని పిల్చుకునే శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం ఇండస్ట్రీకి వచ్చి ఇరవయ్యేళ్లు దాటుతున్నాయి.

ఇన్నేళ్ళలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, ఒరియా, తుళు మొదలైన భాషల్లో 19 వేలకుపైగా పాటలు పాడాడు ఎస్పీ.

నటుడుగా కొన్ని చిత్రాల్లో కనిపించినా 'కేలడి కణ్మణి' అనే తమిళ చిత్రంలో హీరోగా ప్రధాన పాత్రను పోషించి శెభాష్ అనిపించుకున్నాడు.

'కేలడి కణ్మణి' త్వరలో తెలుగులోకి కూడా అనువదింపబడుతోంది.

పాటలు పాడటం, సంగీత దర్శకత్వం, నటన, డబ్బింగ్ చెప్పడం... ఇన్ని చేస్తున్న బాలుని – 'ఆరిన్ వన్' అనవచ్చు.

—ఖి.పద్మజ

